
బాన్సువాడలో ..


తాడ్వాయి మండల కేంద్రంలో ..


కామారెడ్డి పట్టణంలోని ఆర్యనగర్‌లో..


కంభపూర్‌లో..

రంగుల కేళి..హోలీ



ఎల్లారెడ్డిలో హోలీ ఆడుతున్న చిన్నారులు

జిల్లాలో సోమవారం రంగుల పండుగ హోలీని ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. కిరాణా షాపుల నుంచి వివిధ రకాల రంగులను కొనుగోలు చేసి చిన్నా పెద్దా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. శుభాకాంక్షలు చెప్పుకున్నారు. డీజేలు ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. బాన్సువాడ పట్టణంలో జరిగిన హోలీ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలని ఆకాంక్షించారు. పలు చోట్ల కామ దహనం కార్యక్రమం సోమవారం కూడా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


మద్నూర్: హోలీ సంబురాల్లో మార్వాడీ మహిళలు


దేవునిపల్లిలో..


భిక్కనూరు మండలం శ్రీసిద్ధరామేశ్వరనగర్‌లో..


నర్వలో..


నిజాంసాగర్‌లో..


కామారెడ్డి పట్టణంలో.. హిందూ వాహిని కార్యకర్తలు


రామారెడ్డిలో..


ఎల్లారెడ్డిలో.. డీఎస్పీ తదితరులు


రాజంపేటలో..


ఉత్నూర్‌లో ..


నస్రుల్లాబాద్‌లో..


జిల్లా కేంద్రంలోని వీక్లీమార్కెట్‌లో..


అశోక్‌నగర్ కాలనీలో చిన్నారులు


గోపాలస్వామి రోడ్‌లో..


మద్నూర్‌లో ..


జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో..


దోమకొండలో.. చిన్నారులు


మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో..


కలెక్టరేట్ ఆవరణలో.. ఉద్యోగులు

క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ ఎండ్రియాల్ అధ్యక్షుడిగా సంజీవులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎండ్రియాల్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంజీవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులు, అనుబంధ కమిటీలను కూడా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, షౌకత్‌అలీ, శ్యాంరావు, అఖిల్‌రావు, రాంచంద్రం, శ్రీకాంత్, నర్సారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, దశరథ్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు సన్మానం



భిక్కనూరు: మండల కేంద్రం సమీపంలోని వసతి గృహంలో మంత్రి సీతక్కను భిక్కనూరు మండల కాంగ్రెస్ నేతలు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలపైన ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు బల్యాల రేఖాసుదర్శన్, నేతలు నర్సింహారెడ్డి, లింబాద్రి, కల్లూరి సిద్ధరాములు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకి షాక్



మద్నూర్(జుక్కల్): మద్నూర్ ఎంపీపీ లక్ష్మీబాయి, ఆమె భర్త బస్వంత్‌రావ్ సోమవారం బీఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్‌ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఎంపీపీపై అవిశ్వాసం పెడుతున్న సమయంలో ఆమె బీఆర్‌ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో అవిశ్వాసం రద్దు జరిగినట్లేనని కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మద్నూర్ ఎంపీపీ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దరాస్ సాయిలు, బస్వరాజ్‌పటేల్, వైస్ ఎంపీపీ జైపాల్‌రెడ్డి, నాయకులు సంగమేశ్వర్, చౌల హన్మండ్లు స్వామి, రమేశ్, గంగాధర్, దీన్‌దయాల్, హన్మంత్ ఉన్నారు.

విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా జోగిని రాజయ్య(ట్రాక్టర్), కార్యదర్శి నాయిని నడిపి గంగయ్య, కోశాధికారిగా బద్దం రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వడ్ల బాల్‌రాజ్, నల్ల బాయికాడి సాయిరెడ్డి, కుమ్మరి రాజయ్య, రాజేందర్, నల్ల వెంకట్ రెడ్డి, జనగామ రాంరెడ్డి, సాకలి పున్నం రాజయ్య, తడిగెం రాజేందర్, గాదారి లచ్చిరెడ్డి, తాడ్వాయి నారాయణ తదితరులను ఎన్నుకున్నారు. మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంకాయల రవి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' దొరక్క వెనక్కి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): ఉపాధి హామీ డిమాండ్ లెటర్ రాసిచ్చినా పనులు చేసే వారి జాబితాలో పలువురి పేర్లు రాకపోవడంతో కూలీలు నిరాశతో వెనక్కి వెళ్లారు. సోమవారం కాటేపల్లి గ్రామ శివారులో ఉపాధి హామీ పనుల కోసం సుమారు 4 కిలో మీటర్లు దూరం వెళ్లారు. తీరా వెళ్లిన తర్వాత కూలీలలో పలువురి పేర్లు లేవని చెప్పారు. మండల అధికారులను ఫోన్‌ల్లో సంప్రదించగా నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. అధికారులు ఉపాధి పని కల్పించడంలో నిర్లక్ష్యం చూపించారని కూలీలు ఈసందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

మొదలైన తాగునీటి కష్టాలు

- పలు తండాలకు అందని మిషన్ భగీరథ నీరు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

పెద్దకొడప్‌గల్(జుక్కల్): ఇంకా వేసవి ఆరంభం కానేలేదు. ఎండలు ముదరనే లేదు. కానీ అప్పుడే నీటి కటకట మొదలైంది. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎండలు ముదిరేకొద్ది నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే పరిస్థితి నెలకొంది. మండలంలో పోచారం తండా, కుబ్యానాయక్ తండా, బూర్గుపల్లి, బేగంపూర్, శివాపూర్ గ్రామాలకు మిషన్ భగీరథ నీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు, నాలుగు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. దూరప్రాంతాల వ్యవసాయ బోర్ల నుంచి తాగు నీరు తెచ్చుకుంటున్నామని చెబుతున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి తాగు నీటి సమస్య పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.


పోచారం తండాలో ట్యాంకర్ పైకి ఎక్కి నీళ్లు తీస్తున్న మహిళ

ట్యాంకర్ నీళ్లే దిక్కు

పోచారం తండాలో ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీరు రాలేదు. బోరుబావిలో నీళ్లే తెచ్చుకుంటున్నాం. ఎండా కాలంలో బోర్లలో నీరు రాకపోవడంతో వ్యవసాయ బోరు నుంచి ట్యాంకర్ నీళ్లు వాడుకుంటున్నాం. అధికారులు స్పందించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం...

– జోద్రజ్, పోచారం తండావాసి

రెండు రోజుల్లో పరిష్కరిస్తాం

పోచారం తండా, కూబ్యానాయక్ తండా, సీతారాం తండాల్లో నీటి సమస్య ఉందని మా దృష్టికి వచ్చింది. మిషన్ భగీరథ పైపు లైన్ మరమ్మతుల వల్ల గత మూడు రోజుల నుంచి నీళ్లు రావడంలేదు. మరమ్మతులు పూర్తి చేసి రెండు రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.

–కౌషిక్, మిషన్ భగీరథ డీఈ

ఆధ్యాత్మికం

ఘనంగా మల్లన్న కల్యాణం



లింగంపేట(ఎల్లారెడ్డి): భవానిపేటలో సోమవారం మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా హోలీ పండుగ సందర్భంగా కేతమ్మ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అగ్ని గుండాల మీదుగా మల్లన్న దేవుని నామస్మరణ చేసుకుంటూ నడిచారు.అనంతరం అన్నదానం చేశారు.అలాగే ఒగ్గు కళాకారులతో కళాజాత కార్యక్రమం నిర్వహించారు.

నవదుర్గ వ్రతం..

కామారెడ్డి అర్బన్: హోలీ మదన పున్నమి సందర్భంగా సోమవారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలోని శారదా ఆదిశంకర ఆలయంలో భక్తి శ్రద్ధలతో నవదుర్గ సామూహిక వ్రతం నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆలయ కమిటీ తరపున పూజా సామగ్రి అందజేశారు. అన్నదానం చేశారు.



చండీ మంత్రాలయంలో..

స్థానిక శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీ చండీ మంత్రాలయంలో మదన పున్నమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

రాజంపేట: మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆలయం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న సిద్ధరాములు, బంధం క్రిష్ణమూర్తి, సుభాష్‌డ్డి, తదితరులు పాల్గొన్నారు.

హోలీ వేడుకల్లో మాజీ స్పీకర్



బాన్సువాడ రూరల్: రంగుల పండుగ హోలి సందర్భంగా తాడ్కోల్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉల్లాసంగా..ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు రంగులు పూశారు. గ్రామస్తులు జడకొప్పు కోలాటం ఆడుతుంటే భజన పాటలకు తాళాలు వేశారు. ఆయన వెంట నాయకులు అంజిరెడ్డి, ఎర్వాల క్రిష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగుల గంగారాం ఉన్నారు.

నేడు కుస్తీ పోటీలు

లింగంపేట(ఎల్లారెడ్డి): కొండాపూర్‌లో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా ప్రతి ఏటా కుస్తీ పోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రామంలోని శివాలయం, హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేసి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత కుస్తీ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేస్తామన్నారు. కుస్తీ వీరులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కుల సమావేశాల నిర్వహణపై ఆగ్రహం

- స్థానికేతరుడు నిర్వహించడంపై ఫిర్యాదు

భిక్కనూరు: మండలంలో బీఆర్‌ఎస్ జహీరాబాద్ స్థానానికి పోటీ చేస్తున్న గాలి అనిల్ కుమార్‌కు మద్దతు ఇవ్వాలంటూ స్థానికేతరుడైన ఒక బీఆర్‌ఎస్ నేత గ్రామాల్లో కుల సంఘాల సమావేశాలను స్థానిక బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలకు చెప్పకుండా నిర్వహించడంపై ఆపార్టీ స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాలి అనిల్ కుమార్ మన కులానికి చెందిన వ్యక్తి అని బహిరంగంగా ఆయన మద్దతు తెలపాలి అంటూ భిక్కనూరు మండలం జంగంపల్లి, పెద్దమల్లారెడ్డి గామాల్లో ఒక కుల సంఘం సభ్యుల సమావేశాన్ని రాజంపేట మండలానికి చెందిన విండో వైస్ చైర్మన్ అంద్యాల రమేష్ ఆదివారం, సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాల గురించి ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ నేతలకు కనీసం సమాచారం ఇవ్వకుండా సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై స్థానిక బీఆర్‌ఎస్‌నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు కులం రంగు పూయడం వల్ల ఇతర కులస్తుల్లో అభ్యర్థి పట్ల వ్యతిరేకత పెరుగుతుందని బీఆర్‌ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా తమ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పేరిట కుల సంఘం సభ్యుల సమావేశాలను నిర్వహించడం పార్టీకి నష్టం కలుగజేస్తోందని వాపోతున్నారు.ఈ విషయమై పెద్దమల్లారెడ్డి విండో చైర్మన్ రాజగౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సతీష్‌రెడ్డిలు సమావేశాలు నిర్వహించి పార్టీ అభ్యర్థికి కులం రంగు పూస్తున్నాడని రాజంపేట విండో వైస్ చైర్మన్ అంద్యాల రమేష్‌పై బీఆర్‌ఎస్ కామారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్‌కు వారు సోమవారం ఫిర్యాదు చేశారు. సమావేశాలు నిర్వహించాలనుకుంటే తమ నాయకుడు గంప గోవర్ధన్ అనుమతి తీసుకుని నిర్వహించాలని, ఇలా వన్‌మెన్ షోలాగా సమావేశాలు నిర్వహించడం పద్ధతి కాదని హితవు పలికారు.

బీజేపీలో చేరిన పద్మాజీవాడి మాజీ సర్పంచ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని పద్మాజీవాడి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మడిపెద్ది కవితా ఆనంద్ సోమవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరారు. సర్పంచ్‌తో పాటు మరో 30 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్, బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ నాయకులు మార రమేశ్ రెడ్డి, భూంరావు, తదితరులు పాల్గొన్నారు.



పాత రూ.100 రద్దని వదంతులు

రామారెడ్డి: పాత వంద రూపాయల నోట్లు ఉన్న వారు బ్యాంకుల్లో జమ చేసుకోవాలని ఈ నెల చివరి తర్వాత 100 నోట్లు రద్దవుతాయని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించడంతో పలువురు అయోమయానికి గురై బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు. కన్నాపురం గ్రామానికి చెందిన నర్సయ్య అనే వృద్ధుడు రూ.2 వేలు విలువైన పాత వంద రూపాయల నోట్లను పట్టుకొని బ్యాంకుకు మార్చుకుందామని రాగా హోలీ పండుగ సందర్భంగా సోమవారం బ్యాంకుకు సెలవు దినం కావడంతో రామారెడ్డిలోనే ఓ షాప్‌నకు వెళ్లి మార్చుకున్నాడు. పాత నోట్లు రద్దవుతాయని ఆ నోట ఈ నోట ప్రచారం కావడంతో ఎక్కువగా వృద్ధులు తమ దగ్గర ఉన్న నోట్లను పట్టుకొని బ్యాంకులకు వస్తున్నారు.


పాత నోటు చూపిస్తున్న నర్సయ్య

అలాంటిదేమీ లేదు

పాత వంద రూపాయలు నోట్లు రద్దవుతాయనేది వదంతులేనని, అయోమయానికి గురి కావద్దని రామారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్ సూచించారు. ఏమైనా సందేహాలుంటే నేరుగా బ్యాంక్‌కు వచ్చి సంప్రదించాలన్నారు. పాత వంద రూపాయల నోట్ల చెల్లుబాటవుతాయన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూదన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎన్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899